ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ప్రణాళిక శాఖ - గుణంకాలను బలోపేతం ప్రోత్సహించడం (ఎస్ ఎస్ ఎస్) కు మద్దతు ఎం ఓ ఎస్ పి ఐ జీవో ఐ నుండి అదనపు నిధులను కోరుతూ రాష్ట్ర అమలు కమిటీని ఏర్పాటు చేయడం ఆదేశాలు జారీ చేయడమయింది.

ప్రణాళిక (×) శాఖ.

జి.ఓ.ఎంఎస్.నెం.4 **తేదీ 19 - 02- 2025**

ఈ క్రింది వాడిని చదవండి.

1. **డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎం ఓ ఎస్ పి ఐ.జి.ఓ ఐ. నుండి లేఖ నెం. 1- 11 - 2012 /3/ 2016 - ఐ ఎస్ ఎస్ పి పార్ట్ 2 తేదీ 27- 12- 2024.**
2. **డైరెక్టర్ డి ఇ ఎస్ విజయవాడ నుండి లేఖ నెం. /160/ కోఆర్డినేషన్ అదనపు నిధులు 2025 తేదీ 30- 01 - 2025.**

ఉత్తర్వు

పై మొదటి పేర్కొన్న లేఖలో భారత ప్రభుత్వ గణాంకాలు మరియు కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ (ఎంఓఎస్ పి ఐ) డిప్యూటీ డైరెక్టర్ జనరల్(రాష్ట్ర యూనిట్) గణాంకాల బలోపేతం ప్రోత్సాహానికి (ఎస్ ఎస్ ఎస్) పథకం సవరించిన మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రాలు తమ ఆమోదించబడిన కేటాయింపులలో 50 శాతం వరకు అదనపు నిధులను కోరడానికి అనుమతించడం అయిందని తెలియజేయడమైంది.

ఈ పథకం క్రింది అమలు చేస్తున్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ లోని ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ డైరెక్టరేట్ (డి ఇ ఎస్) ఒకటి. మునుపటి ఎస్ ఎస్ ఎస్ ప్రాజెక్టు మొత్తం రూ 1494.09 లక్షల వ్యయంతో ఆమోదించడంఅయింది . అందులో 2012- 13 నుండి ఇప్పటివరకు ప్రాజెక్ట్ కింద వివిధ

కార్యకలాపాల అమలు కోసం రూ 1205.50 లక్షల ఖర్చు చేయడమైనది ,మరియు ఉప- పథకం ప్రస్తుతం చెల్లుబాటు 2026 మార్చి 31 వరకు ఉంది.

2. పై చదివిన రెండవ లేఖలో విజయవాడలోని డి ఇ & ఎస్ డైరెక్టర్ , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన రాష్ట్ర ఉన్నత స్థాయి కమిటీ (ఎస్ హెచ్ ఎల్ ఎస్ సి)మరియు కార్యదర్శి (ప్రణాళిక) అధ్యక్షతన రాష్ట్ర అమలు కమిటీ (ఎస్ఐసి) ఏర్పాటు చేయాలని కోరడమయింది. ఇ కమిటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనకు ముందు చేసినట్లుగా ఎస్ ఎస్ ఎస్ పథకం కింద అదనపు నిధులను కోరుతూ ప్రతిపాదనలు సమర్పించడానికి ఉద్దేశించడమయింది.

3. ప్రభుత్వం నిశితంగా పరిశీలించిన తర్వాత ఈ క్రింది సభ్యులతో రాష్ట్ర అమలు కమిటీ (ఎస్ ఐ సి) ని ఏర్పాటు చేయడమయింది.

వరుస సంఖ్య	హోదా	చైర్మన్ /సభ్యులు
1	ప్రభుత్వం ముఖ్య కార్యదర్శి ప్రణాళిక శాఖ	చైర్మన్
2	జాయింట్ డైరెక్టర్ /డిప్యూటీ డైరెక్టర్ డి ఇ ఎస్ లో పథకం నిర్వహణ	సభ్యుడు
3	ఆర్థిక శాఖ ప్రతినిధి అదనపు కార్యదర్శి/ ఉప కార్యదర్శి.	సభ్యుడు
4	వ్యవసాయ శాఖ సీనియర్ అధికారి	సభ్యుడు
5	డైరెక్టర్ డి ఇ ఎస్	సభ్యుడు కన్వినర్

ఎస్ ఐ సి. విధులు మరియు బాధ్యతలు:

ఏ. రాష్ట్ర /యు టీ స్థాయిని ప్రాజెక్ట్ ప్రతిపాదనను ప్రతీ కార్యాచరణ వ్యయ అంచనాలతో సహా రాష్ట్ర ఉన్నత - స్థాయి స్క్రీనింగ్ కమిటీ (ఎస్ హెచ్ ఎల్ ఎస్ సి) పరిశీలన కోసం సిఫారసు చేయడంఅయింది.

బి . రాష్ట్ర /యుటి స్థాయిలో ప్రాజెక్ట్ కార్యకలాపాల అమలును పర్యవేక్షించడం

సి. ఎస్ హెచ్ ఎల్ ఎస్ సి పరిశీలన కోసం ప్రాజెక్ట్ సమయంలో ఇంటర్- కాంపోనెంట్ లీ లొకేషన్ ను సిఫార్సు చేయడం.

డి. ఎస్ హెచ్ ఎల్ ఎస్ సి పరిశీలన కోసం ఒక కాంపోనెంట్ లోని కార్యకలాపాలను భర్తీ చేయడం /వదిలివేయడం మరియు ఇంటర్ కాంపోనెంట్ లీ లొకేషన్ లేకుండా సిఫారసు చేయడం.

ఇ. ఆమోదించబడిన కార్యకలాపాలను భర్తీ చేయకుండా మరియు ఏదైనా ఇంటర్ - కాంపోనెంట్ లీ లొకేషన్ లేకుండా ఒక కాంపోనెంట్ లో కొత్త కార్యకలాపాలను చేర్చడానికి ఆమోదించడం.

4. ఎం ఓ ఎస్ పి ఐ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రంలో గణాంకాల బలోపేతం ప్రోత్సహకానికి (ఎస్ ఎస్ఎస్)పథకం అమలు మరియు పర్యవేక్షణకు నోడల్ అధికారిగా ప్రణాళిక శాఖ ప్రభుత్వ కార్యదర్శిని నియమించడం అయింది.

5. విజయవాడలోని డి ఇ &ఎస్ డైరెక్టర్ సమర్థ అధికార వర్గాల ఆమోదించిన అన్ని కార్యకలాపాలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ విధానాల నియమాలు మరియు నిబంధనలకు కట్టుబడి ఉండాలి. (ఎస్ఎస్ఎస్) ఉప - పథకం క్రింద ఉన్న అన్ని కార్యకలాపాలకు రాష్ట్ర ఆర్థిక నియమాలు మరియు ఇతర వర్తించే నిబంధనలను కచ్చితంగా పాటించాలి. మరియు ఎలాంటి పరిస్థితులలోనూ (ఎస్ఎస్ఎస్) ఉప - పథకం పరిధికి వెలుపల ఉన్న ఇతర పథకాలు లేదా కార్యకలాపాలకు నిధులను మళ్లించకుండా చూసుకోవాలి.

6. ఈ విషయంలో డైరెక్టర్ డి ఇ & ఎస్ విజయవాడ వారు తన అనుగుణంగా అవసరమైన చర్య తీసుకోవాలి.

(ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గారి ఉత్తర్వు మేరకు మరియు వారి పేరిట)

పీయూష్ కుమార్

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి.

ఈ క్రింది వారికి

సంబంధిత అధికారులకు.

డైరెక్టర్ డి ఇ &ఎస్ విజయవాడ.

ప్రధాన కార్యదర్శి గారి ఆంతరంగిక కార్యదర్శికి.

ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి గారి ఆంతరంగి కార్యదర్శి కి.

ఈ క్రింది వారికి ప్రతులు.

మంత్రి గారి ఓ ఎస్ డి కి (ఆర్థిక &ప్రణాళిక)

ఎస్ సి/ఎస్ ఎఫ్.

//ఉత్తర్వు మేరకు పంపడమయింది//

సం/-

విభాగాధికారి